

# చిత్రం

(నాటకం)

డి. విజయభాస్కర్

# చిత్రం

## నాటకం

(అది సినిప్రొడ్యూసర్ ఇల్లు. చాలా రిచ్‌గా ఉంది. తెరలేచేసరికి ప్రొడ్యూసర్ ఎదురుగా ఓ విలేఖరి ఉన్నాడు. విలేఖరి పేపర్ చదువుతున్నాడు.)

**విలే** : శాంభవి మూవీస్ వారి తదుపరి చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఈనెల 12వ తారీఖున ఘనంగా జరుగుతుంది. ఈ ఉత్సవానికి, ఇటు చిత్ర పరిశ్రమలోను, అటు రాజకీయ రంగంలో ఉన్న అనేకమంది ప్రముఖులు హాజరవబోతున్నట్లు ప్రముఖ నిర్మాత, దర్శకులు శ్రీ చంద్రశేఖర్‌రావు తెలియజేసారు. ఈ సినిమాలో ప్రముఖ క్రేజీ హీరో శివరాం నటిస్తుండగా, ఆయన సరసన గజలా, ఆర్తి అగర్వాల్ ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు. వాళ్ళే కాకుండా రాశి, రిచా అతిథి పాత్రల్లోను, రమ్యకృష్ణ మరో ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు తెలియచేసారు. కవరేజ్ బాగుందా సార్!

**ప్రొ** : ఆ! చాలా బాగావచ్చింది. థ్యాంక్స్!

**విలే** : మా పేపర్లో వచ్చినట్లు, ఇంకో పేపర్లో రాలేదు.

**ప్రొ** : థ్యాంక్స్!

**విలే** : థ్యాంక్స్ ఓ.కె. మీ ఫోటో కూడా వచ్చింది. చూసారా!

**ప్రొ** : థ్యాంక్స్!

**విలే** : థ్యాంక్స్ సరే! స్కూల్స్ ఓపెనయ్యాయి. పిల్లలకు ఫీజులు, యూనిఫారాలు, పుస్తకాలు, Expenditure month ఇది. కావాలంటే మరో రెండు రోజులు పోయాక ఫుల్ కవరేజిస్తా!

**ప్రొ** : (పర్స్‌లోంచి కొన్ని నోట్లు తీసిచ్చాడు) సిన్మాలు తీసి బతికేవాడి కన్నా రోడ్డు మీద చెత్త తీసుకుబతికే వాడు బెటరు.

**విలే** : డెఫినిట్‌గా

**ప్రొ** : ఆ!

**విలే** : ఎందుకంటే చెత్తతీసేవాడు సమాజానికి ఆరోగ్యాన్నిస్తున్నాడు.

**ప్రొ** : మేము అనారోగ్యాన్నిస్తున్నామా?

**విలే** : ఆ మాట నేను అనలేను గానీ, మీరంటే మాత్రం ఒప్పుకోకుండా ఉండలేను.

ప్రొ : మొత్తానికి విలేఖరి బుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు.

విలే : ఇంతకు మీ సిన్మా కథేంటండీ!

ప్రొ : ఇప్పటివరకు మా బేనర్లో వచ్చిన సిన్మాలకు భిన్నంగా ఉంటుంది.

విలే : కథేంటో చెబితే భిన్నమో కాదో మేము చెబుతాం.

ప్రొ : ఇప్పుడు కాదు తర్వాత చెబుతాను.

విలే : పోనీ హీరో పాత్రేంటో చెప్పండి.

ప్రొ : వెరైటీగా ఉంటుంది.

విలే : వెరైటీ ఏంటో చెప్పాలి కదా!

ప్రొ : ఇప్పుడు కాదులే

విలే : పోనీ హీరోయిన్ వేషం ఏంటో!

ప్రొ : ఆ... డిఫరెంట్‌గా ఉంటుంది.

విలే : ఆ డిఫరెన్స్ ఏమిటని అడుగుతున్నాను.

ప్రొ : ఇప్పుడు మేము తియ్యబోయే క్లైమాక్స్ ఏ సిన్మాలో ఎవ్వరు తియ్యలేదు. టోటల్ డిఫరెన్ట్‌గా, రిచ్‌నెస్‌తో తియ్యబోతున్నాం. కథలో ఓ వైవిధ్యం కథనంలో ఓ కొత్తదనం, ఫైట్స్‌లో ఇంక చెప్పనక్కర్లేదు. కథ మొత్తం ఇండియన్ స్క్రీన్ మొత్తం మీద first of its kind అనిపించేలా తీస్తున్నాం – చాలా ఇంకా కావాలా!

విలే : ఇంకా కావాలా అని అడుగుతారేంటండీ! ఇంకో రెండు పెద్దనోట్లు ఇలా పడేయ్యండి.

ప్రొ : నేనడిగింది నోట్లు గురించి కాదు. వివరాలు గురించి.

విలే : నేనడుగుతున్నది మీరిచ్చే వరాల గురించి. ఇలా మరో రెండు పడేయ్యండి – ఇలా ఇవ్వండి

ప్రొ : (నోట్లుఇచ్చి) బాగా రాయాలి గురూ!

విలే : చూడండిసార్! మీకు చెప్పేటంతటోడ్ని కాదు గానీ నేను చెబుతుంది నిజం. వేలకు వేలు పోసి ఆ ఎలక్ట్రానిక్ మీడియాలో పబ్లిసిటీ ఇస్తారు. ఎవరు చూస్తారండి. టి.వి. చూస్తూ చూస్తూ తల అలా తిప్పేసరికి ఇలా బొమ్మ మాయమైపోతుంది. అదే ప్రింట్ మీడియా ఉందనుకోండి – పేపర్‌లో ఒక బొమ్మేసి ఒక ఐటమ్ వేస్తే పేపర్ కొన్నవాడు చదువుతాడు. ప్రక్కింటి వాడు చదువుతాడు. టీపాయ్ మీద పడేస్తే ఇంటికొచ్చిన గెస్ట్‌లు చదువుతారు. ఆ పేపర్లో ఓ చొక్కా చుట్టి ఇస్త్రీకి తీసుకెళ్ళామనుకోండి. ఇస్త్రీవాడు చదువుతాడు.

పాతపేపరు కొనేవాడికి అమ్మేశారనుకోండి, అది కొన్న షాపువాడు చదువుతాడు. వాడు ఏ బజ్జీల బండి వాడికో అమ్మాడనుకోండి. బజ్జీల బండివాడు చదువుతాడు. ఆ పేపర్లో బజ్జీలు కట్టి ఏ కష్టమర్‌కో ఇచ్చారనుకోండి – ఆ బజ్జీలు తినే కష్టమర్ చదువుతాడు. చూస్కోండి ప్రింటు మీడియాకున్న రేంజ్ ఏంటో! పైగా నేను రాస్తున్నది Paid Ad కాదుగా! Free ఆర్టికల్. సరే నా ఇంట్లో ఆర్టికల్స్ కొనుక్కోవడానికి కొంత Pay చేస్తున్నారు. నేను తీసుకుంటున్నాను. కాని మా ప్రెస్ వాళ్ళకిచ్చే ప్రతి పైసా వేస్ట్ కాదు. అది విషయం. ఇంకో వెయ్యి ఈ కవర్లో పాడేయ్యండి మీ సినిమా ఓపినింగ్ దగ్గర్నుండి క్లోజింగ్ వరకు కవర్ చేసుకొనే పూచీనాది.

ప్రొ : బాగా రాయాలి మరి

**విలే** : అది నేన్జూసుకుంటాను. ఇంతకి మీ సిన్మా కథేంటి సార్!

ప్రొ : అది తెలిస్తే నీకు రెండు వేలెందుకు దొబ్బెట్టుకుంటాను.

**విలే** : ఓహో ఇంకా కథ నాట్ రడీ అనుకుంటాను.

ప్రొ : అవును.

**విలే** : అయినా మీరేమీ వర్రీ కావద్దు. మీరు కథలేకుండా సిన్మా తీస్తున్నారంటే, నేను వివరాలు లేకుండా వార్త రాసేస్తాను. ఇంతవరకు ఇటువంటి కథ ఇటు దక్షిణాదిలో కాని అటు ఉత్తరాదిలో గాని, ఇటు బాలీవుడ్‌లో గాని అటు హాలీవుడ్‌లో గాని రాలేదని వ్రాసి పారేస్తాను. న్యూస్ పంపే టైం అవుతుంది. వస్తాను. (అసిస్టెంట్ డైరెక్టర్ బాలు వచ్చాడు)

ప్రొ : వచ్చావా! రా! మొన్ననగా కథ వినిపిస్తామని హీరోకి చెప్పాం. మొన్నలేదు. నిన్నలేదు. ఈ రోజైనా వినిపించకపోతే ఎలాగయ్యా బాలు! ఎక్కడయ్యా రైటర్.

**బాలు** : ఈరోజు వస్తాడు సార్

ప్రొ : ఎప్పుడు? ఎప్పుడొస్తాడు? మొన్న చెప్పిన మార్పునైనా చేసాడో లేదో కనుక్కో.

**బాలు** : (ఫోన్ దగ్గరకు గబగబ వెళ్ళాడు. ఫోన్ ట్రై చేసాడు) హాలో! రైటర్ కందుల గారు లేరమ్మా?.. బయల్దేరారమ్మా! ఎంతసేపయిందమ్మా... మన ఆఫీసుకే బయల్దేరారండి.

**లచ్చన్న** : (ఆఫీస్ బోయ్ లచ్చన్న కప్పులు తెచ్చి టీపాయ్ మీదపెడుతూ) అంతేలెండి! పెరట్లో మొక్క వైద్యానికి పనికిరాదని బ్రహ్మాండమైన సూపర్ డూపర్ హిట్టయ్యే కథ చెప్తానంటే వినరు.

ప్రొ : ఒరేయ్ లచ్చిగా!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chitram**

* * *